

# గాయత్రి మొగుడు

చందా అశోకవర్ధన్

"డార్లింగ్ రమేష్...రమేష్...."

"ఒస్తున్నా ... ఒస్తున్నా గాయత్రి డియర్..."

"ఏంటి...ఇంకా ఒస్తున్నానంటావ్... ఈపాటికి వచ్చెయ్యాలి. ఎన్నిసార్లు పిలవమంటావ్...."

"క్షమించండి ...పొయ్యిమీద పప్పు అడుగంటి పోతుంటేనూ దింపిఒచ్చేను.

"తొందరగా కానీ .... ఆఫీసుకి టైమయి పోతోంది. నీకేం పది గంటల కెళతావు స్కూలుకి నాలుగు ముక్కలు ఆ పిల్లలకి చెప్పి, చక్కగా నాలుగింటి కల్లా ఇంటి కొస్తావ్. నేనేమో, ఎనిమిది గంటలకల్లా వెళ్ళిపోవాలి.ఫ్యాక్టరీకి లేక

పోతే మా బాస్ ఎగిరి పడతాడు. రావణా సురిదీలా.

"అయిపోయింది డియర్......ఒక్క నిమిషం. చాయకి పోపేస్తే అయిపోతుంది. గరిట తిప్పుకుంటూ వెళ్ళిపోయాడు రమేష్."

"ఊఁ తొందరగా కానీయ్..."

"అలాగే_"

కుర్చీలో కూర్చుని, కాండిల్ తొడుక్కుంటోంది. గాయత్రి.

"మమ్మీ ... స్కూలు ఫీజు కట్టాలి... ఇవాళే ఆఖరి రోజు....నసిగిందిసుగుణ.

"మమ్మీ నా గేమ్స్ యూనిఫారమ్ చిరిగిపోయింది. బెదురుతూ చెప్పాడు వెంకట్....

చిరిగిపోతే డాడీని కుట్టమనక పోయావా? నా లుగింటికే ఇంటికొస్తారు కదా ఏం చేస్తారు? అప్పటినుంచి ఇంట్లో. వెధవ ఫ్యాక్టరీ నుంచి నేను కొంపకు చేరుకునే సరికే రాత్రి ఎనిమిదవుతుంది,ఛీ..ఛీ...

"డియర్ .... భోజనం రెడీ ...." రమేష్, గాయత్రి పర్సు. హాండ్ బ్యాగు సిద్ధం చేస్తూ చెప్పాడు.

"వడ్డించు వస్తాను." అంటూసుగుణ స్కూలు ఫీజుకి డబ్బు లిచ్చి, వచ్చి కంచంముందు కూర్చుంది గాయత్రి రమేష్ వడ్డిస్తున్నాడు.

"డియర్_ బియ్యం నిండుకున్నాయి. రేపటికి సరిపోవు" మెల్లగా వసిగాడు రమేషు.

"అదేమిటి రమేష్. ఈనెం అప్పుడే అయిపోయాయేం? ఇవాళింకా ఇరవై అయిదో తారీకేగ? కోపంగా అరిచింది గాయత్రి

"అదేమిటి డియర్.... నేనేమైనా దుబారాగా ఖర్చుపెడుతున్నాననుకున్నావా? ఈ నెలలో మీ బాస్నీ, మరి కొందరు కొలీగ్స్నీ మూడు నాలుగు సార్లు భోజనానికి పిలవలా .. "

"నాన్సెన్సు అయినా.... ఇంత ఖర్చేమిటి? ఈ నెం అప్పుడే రెండుసార్లు చక్కెర బ్లాకులో కొన్నాం. నీఖర్చు నాకర్థం కావడంలేదు. చూసి ఖర్చుపెట్టు" రుసరుస లాడుతూ, హాండ్ బ్యాగ్ తీసుకుని వెళ్ళిపోయింది గాయత్రి.

కంటనీరు పెట్టుకున్నాడు రమేష్ ...

పిల్లలు తండ్రికేసి చూసి ఏడవకు నాన్నా_అమ్మకెప్పుడూ కోపమేగా..." అంటూ దగ్గరికెళ్ళి కళ్ళనీళ్ళు తుడిచారు.

"అవును బాబూ .. ఏడవను .... మీ అమ్మకి ఎంతచేసినా కోపమే. ఊరిమీద కోపం, ఇంటికొచ్చి మొగుడిమీద చూపిస్తుంది. చవగ్గా దొరికేడు కదూ!" కళ్లొత్తుకున్నాడు రమేషు.

"నాన్నా....చాకిలెట్లు కావాలీ ..ఊ... ఊ....ఊ ..." మూడేళ్ళ బుజ్జిగాడు, మారాం మొదలెట్టాడు...ఓయ్...ఓయ్... ఓయ్....ఏడవకు బాబూ...ఊరుకో ....

సాయంత్రం అమ్మగారు ఆ ఫీసు ం చొచ్చేటప్పుడు తెస్తుంది నాన్నా .... ఊరుకో...." ఎత్తుకుని బుజ్జగిస్తున్నాడు రమేష్....

"నాన్నా .... స్కూలుకి టైమైంది. టిఫిన్ కట్టు."

"వస్తున్నా నమ్మా .... ఒరేయ్ ... వెంకట్ .... దానికి టిఫిన్ కట్టియ్యరాదుట్రా .... కొంచెమైనా పనిరాదు. ఎలా మసులుతాదో ఏమిటో పెళ్ళాం దగ్గర.

"నాకేం నాన్నా... మొగాణ్ణి. అక్కని నేర్చుకోమనిచెప్పు పని.

"ఒరేయ్ .... ఒరేయ్ .... అవన్నీ పాతమాటలురా. మహిళా సంవత్సరంలో మగాడు అలా మాట్లాడుకూడదు. అందుకేగా మీ అమ్మ నాచేత వంట చేయిస్తోంది. సరేలే పద .... నీకు స్కూలు టైమయి పోతోంది ...." అంటూ టిఫిన్ కట్టడానికి లోపలి కెళ్ళిపోయాడు రమేష్.

* * *

ఇదంతా పక్కనాటా లోంచి చూస్తున్న పరంధామయ్యగారికి ఏమీ అర్థంకాలేదు.

"మీనాక్షి ! ఏమిటే ఈగోల !ఆవిడ, వంటా పెంటా అంతా ఈన మొహాన పడేసి పోతుందేం ? ఛ స్తు న్నా డా మానవుడు." అన్నారు అయోమయంగా, పరంధామయ్యగారు.

మునుపు బాగానే వుండేదండీ..ఇదిగో ఓ నెల్లాళ్ల నుంచీ ఇలా మొదలెట్టింది. ఏమిటే అంటే.... ఇదేదో మహిళా సంవత్సరంట కదూ .... అందుకనీ మీటింగు లయ్యాయట. ఆ మీటింగులో. ఆడవాళ్ళ హక్కులూ, స్వాతంత్ర్యం మొదలయిన విషయాలు మాట్లాడుతూ, పుండరీకాక్షమ్మగారు చెప్పారట, అంటే మహిళా సంస్థ అధ్యక్షురాలు .."

"పుండరీ కాక్షమ్మంటే...ఆవిడేనా... కామయ్య పెళ్ళాం...." మధ్యలో ప్రశ్న వేశారు పరంధామయ్యగారు.

"ఆ(.... ఆ( ... ఆవిడే..." తల ఊపింది మీనాక్షమ్మ

"ఈ ది బాధ పడలేక ఒకనాడు బటలుకక దానికని బావికెళ్ళి, దూకి చచ్చాడా కామయ్య ...."

"అలాగా".... బుగ్గలు నొక్కుకుంది మీనాక్షమ్మ.

"ఆవిడందిట మీటింగులో...ఆడాళ్ళే ఎందుకు వంటచేసి యిల్లుచూసుకోవాలి.? మొగాడెందుకు చెయ్యగూడదు. ఆడవాళ్ళు ఉద్యోగాలు చెయ్యటంలా ? అలాగే మొగాళ్ళు వంటచేస్తే తప్పేమిటి ?" అని. అప్పటినుంచీ గాయత్రి మారి పోయిందండీ....తను మగాడిలా ఆఫీను, బజారుపన్లు చేస్తుంది. అతను వంటా, పిల్లలూ, చూసుకుంటున్నాడు." చేతులు తిప్పుకుంటూ చెప్పింది మీనాక్షమ్మ.

"ఇంకానయం. అతనిచేత పిల్లల్ని కూడా కనిపించేలా వుందా అమ్మాయి, నవమాసాలూ మోయించి. హయ్యోరాత! మనవాళ్ళు 'స్త్రీ స్వాతంత్ర్యం' అనే మాటని ఎంత దుర్వినియోగం చేస్తున్నారూ

"అదేమిటండీ ... పేపర్లల్లోనూ .... మీటింగుల్లోనూ. ఈ విషయాలు రోజు చెబుతున్నారటగా! ఎదురింటావిడ చెప్పింది." అంది ఆశ్చర్యంగా. తను విన్నది తప్పాఅన్నట్టు.

"అసలు ఈ గొడవంతా విదేశాల లోంచి పుట్టుకొచ్చింది. కొన్ని దేశాలలో స్త్రీకి ఓటువేసే హక్కులేదు. అంటే రాజకీయాలలో పాల్గొనే అర్హత లేదన్నమాట". "కానీ, మన దేశంలో వుందిగా .... అందుకే ఆడవాళ్ళు కూడా మంత్రులవుతున్నారుగా. మనకి ఆడ ప్రధాన మంత్రి లేదూ...." తనకి బాగా అర్థమయినట్టు చెబుతోంది మీనాక్షమ్మ. "కరెక్టు. అయితే మనదేశంలో చదువుకున్న ఆడవాళ్ళ సంఖ్య మరీ తక్కువ. స్వేచ్ఛగా అమ్మాయిలని చదువుకోనివ్వడం, తను ఏం చదువు కోవాలనుకుందో, ఎలా స్థిరపడాలనుకుందో, జీవితంలో, నిర్ణయించుకునే హక్కును పొందడం ఆడవాళ్ళకి కావాలి. అంతే కాదు. విద్యావంతురాలైన స్త్రీ ఉద్యోగం చేస్తూ వుంటే, ఉన్నత స్థానాన్ని పొందే అర్హత కలిగినప్పుడు, "ఆడది" అని నిర్లక్ష్యం చెయ్యకుండా ఆ స్థానాన్ని ఆమెకివ్వడం— ఇవి వాళ్ళు అడగదలుచుకున్నవి. పొందదలుచుకున్నవీను. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తున్నప్పుడు, ఆమె యింటి పనతో సతమతమయి పోతూవుంటే, మగాడు సహాయం చెయ్యడం మానవత్వం. తనకి చాతయితే చేస్తాడూ. చెయ్యలేని వాడయితే, ఎవరిచేతైనా చేయిస్తాడు. అంతే కాని, గాయత్రిలా తయారయితే జీవితం తల్లకిందు లవుతుంది." ఆవేశంతో చెప్పుకుపోతున్నాడు పరంధామయ్యగారు.

ఆమాటలు వింటూనే, మెల్లగా నడుం వాల్చింది, మీనాక్షమ్మ. అంతలోనే ఏదో మెరుపు లాంటి ఆలోచన ఏదో వచ్చి ఛటుక్కున లేచి కూర్చుంది.

"ఏమండీ ఆడవాళ్ళకి మరికొన్ని హక్కులు కూడా కావాలండీ" -అంది ఏదో తీవ్రంగా ఆలోచిస్తూ.

"ఓస్....ఓస్.... తమరు కూడా అడుగు తున్నారన్నమాట. అయితే ఇంకేం, రేపటినుంచి నువ్వూమీటింగుల కెళ్ళొచ్చు" — నవ్వుతూ అన్నారు పరంధామయ్యగారు.

"ఛీ...పోండీ... ... మీకెప్పుడూ, నేనేంచెప్పినా వేళాకోళమే. కోడళ్ళూ, అల్లుళ్లూ వచ్చినాకూడా మీ చిలిపిచేష్టలు తగ్గలేదు.

అప్పుడే ఏదోపనిమీద హాల్లోకొచ్చిన


వాసంతి, అత్తమామల పరస్పర పరిహాసంచూసి। ముసిముసి నవ్వులతో లోపలికెళ్ళిపోయింది, ఆ ముసలి దంపతుల అన్యోన్య దాంపత్యాన్ని తలుచుకుంటూ।

"ఊ........ అసలుసంగతి చెప్పు" అన్నారు పరంధామయ్యగారు, మీనాక్షమ్మకేసి చూస్తూ.

"మన ఎదిరింటి కమలమ్మగారి కూతురు గిరిజలేదూ దాని మొగుడు దాన్నో పనిమనిషిచూసినట్టు చూస్తాడు. ప్రతిరోజూ తాగేస్తొచ్చేసి, చావబాదుతాడు. రోజుకో దెబ్బ, మందులూ, కట్లూ. దానికి సాయం ఏడాదికో పిల్ల. అప్పుడే ముగ్గురు పిల్లలు దానికి. చక్కగా చదువుకుంది. బుద్ధిమంతురాలు. కానీ ఈ రాత ఏమిటో? దాని బతుకు దిన దిన గండంలా అనిపిస్తుంది."

విచారంతో చెబుతోంది మీనాక్షమ్మ.

"మీనాక్షీ ఈ విషయాలే మహిళా సంస్థ చర్చిస్తోంది. భర్త ఆ విధంగా భార్యని హింసపెడుతూ వుంటే, ఆ యిల్లాలు, 'నారాత' అనుకొని జీవితంతో రాజీపడి, జీవచ్ఛవంలా బతకనవసరం లేదు. అతని నుండి విముక్తిపొంది, తన స్వశక్తితో తన పిల్లల్ని పోషించుకుంటూ, తనకిష్టమయి, ఎవరైనా చేసుకుంటానని ముందుకొస్తే, వివాహం కూడా చేసుకుని, తిరిగి కొత్త జీవితం, ప్రారంభించే హక్కు ఆమెకుంది "ఇన్




హ్యూమన్ క్రూయల్టీ" కింద ఆమె భర్త నుండి విడాకులు పొందవచ్చు"—

"పరంధామయ్యగారు చెబుతున్న ఒక్కొక్కమాట, జాగ్రత్తగా వింటోంది మీనాక్షమ్మ. రేపే వెళ్ళి ఈ విషయం గిరిజతో చెప్పి ఆమెని ఈ బాధల్లోంచి విముక్తురాలినిచెయ్యాలనుకుంది. మనస్సులోనే మహిళా అభ్యుదయ సంస్థలన్నింటికీ నమస్కరించింది. వెంటనే గాయత్రి జ్ఞాపకానికొచ్చింది. ఛీ ... ఛీ .... ఎంత మూర్ఖురాలు? హక్కులంటే ఇవా? మొగుడిమీద కక్ష తీర్చుకోవడమా? ఆడా, మగా, సమభావంగా మెదిలితే తప్ప లేకపోతే ఈ అస్తవ్యస్తాలూ, హెచ్చుతగ్గులూ ఎప్పటికి మారవు, ఎన్ని సంస్థలు వెలిసినాసరే" ఆలోచిస్తూ మెల్లగా నిద్రలోకి జారుకుంది మీనాక్షమ్మ, గాయత్రి మొగుణ్ణి తలుచుకుని బాధపడుతూ.